https://srivaddipartipadmakar.org/



శ్రీ మహాగణాధిపతయే నమః  శ్రీ గురుభ్యోనమః  శ్రీమాత్రేనమః







శ్రీ ప్రణవపీఠాధిపతి, అభినవశుక
త్రిభాషామహాసహస్రావధాని
బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు



# పిప్పలాద ప్రోక్త శనిస్తోత్రం

**సేకరణ:** పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు శ్రీ కృష్ణ దేవాలయం, యాదవ్ నగర్, నాగోల్, హైదరాబాద్ నందు 63 రోజులు ప్రవచించిన సంపూర్ణ శ్రీ స్కాంద పురాణం నుండి

**ఫలశ్రుతి:** సూర్యపుత్రుడు శనైశ్చరుడు మహానుభావుడు. ఈయనకి సూర్యుడు, శివుడు, బ్రహ్మ, విష్ణువు ఎన్నో వరాలిచ్చారు.

- జన్మలగ్నంలో శని ఉన్నవారు లేదా జన్మలగ్నం నుండి రెండవ స్థానములో శని ఉన్నవారు, అష్టమశని (ఎనిమిదో స్థానంలో శని) ఉన్నవారు, అర్ధాష్టమశని, ఏలినాటిశని ఉన్నవారు 40 రోజులు, రెండు పూటలా ఈ స్తోత్రం చేస్తే శనిప్రభావం తగ్గుతుంది. తీవ్రమైన కష్టనష్టాలు రావు. శుభం జరుగుతుంది.
- సుప్రభాత సమయంలో శుచిగా, పవిత్రంగా శనైశ్చర స్తోత్రము చేయాలి. ఇలా చేస్తే మహాఫలితం వస్తుంది.
- శనివారం నువ్వులనూనె శరీరమంతా రాసుకుని స్నానం చేస్తే అష్టమశని ప్రభావం శాశ్వతంగా తొలగిపోతుంది.
- శనివారంనాడు నువ్వులనూనెతో శనైశ్చర విగ్రహాన్ని అభిషేకించి, ఆ తైలం కొంచెం కొద్దిగా తీసుకొని, కన్నులు మూసుకొని మన కనురెప్పలపై లేపనంగా రాసుకుంటే నేత్రసంబంధిత పీడలు తొలగిపోతాయి.
- నువ్వులు, నువ్వులనూనె దానం పుచ్చుకున్నవారు ఈ శనైశ్చర స్తోత్రము చదివి, గాయత్రీ మంత్రజపం (పది/ నూరు/సహస్ర) చేసుకుంటే, వారికి దానములు పుచ్చుకోవడం వల్ల వచ్చే నష్టములు ఉండవు. వారికి గ్రహదోషాలూ ఉండవు, వారు మహాత్ములు అవుతారు.
- పర్వకాలాలలో అనగా సంక్రాంతి, చతుర్దశి, అష్టమి అనే ప్రత్యేక కాలాలలో ఈ స్తోత్రం చేస్తే కురుక్షేత్రంలో గ్రహణస్నానానంతరం కోటిబారువుల బంగారం దానం చేసినంత ఫలితం కలుగుతుంది. కురుక్షేత్రంలో స్నానం గొప్పది, గ్రహణస్నానం మరింత గొప్పది, గ్రహణస్నానానంతరం సువర్ణదానం చాలా గొప్పది. ప్రభాసక్షేత్రంలో, కురుక్షేత్రంలో దానం చేయలేనివారు ఈ స్తోత్రంతో ఆ ఫలితం పొందవచ్చు.

1. నమస్తే క్రోధసంస్థాయ పింగళాయ నమోస్తుతే |
   నమస్తే బభ్రురూపాయ కృష్ణాయ చ నమోస్తుతే ||
2. నమస్తే రౌద్రదేహాయ నమస్తే చ అంతకాయచ |
   నమస్తే యమసంజ్ఞాయ నమస్తే సౌరయే విభో ||
3. నమస్తే మందసంజ్ఞాయ శనైశ్చర నమోస్తుతే |
   ప్రసాదం కురు దేవేశ, దీనస్య ప్రణతస్య చ ||

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు  బలం గురోః ప్రవర్ధతాం  సమస్త లోకాః సుఖినో భవంతు

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial